25 . 07. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 58 , పేజీలు : 12 వెల:రూ.5/-
SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



కేంద్ర పెట్రోలియం సహజ వాయువు విభాగ మంత్రి హారదీప్ సింగ్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లను కలిసిన ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ



## దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగా సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో ..జంతర్‌మంతర్ వద్ద మా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినల్ బీసి కాదు...కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు): స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ,





## ఆ ఒక్కడి ఆనందం.... వేల మందికి బడి'బాట'గా మారింది

- కేంద్ర మంత్రి బండి సంజయ్ 20 వేల సైకిళ్ల పంపిణీ వెనక కారణమిదే
- 'మోదీ గిఫ్ట్" సైకిళ్ల పంపిణీతో టెన్త్ విద్యార్థుల్లో అంతులేని ఆనందం
- దూరాభారం తగ్గిందంటున్న విద్యార్థులు
- ప్రభుత్వ స్కూళ్లలో హాజరు శాతం పెరిగిందంటున్న అధ్యాపకులు
- రవాణా ఛార్జీలు, మానసిక ఒత్తిడి తగ్గిందంటున్న తల్లిదండ్రులు
- ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న సైకిళ్ల పంపిణీ
- రేపు(శనివారం) హుస్నాబాద్ నియోజకవర్గంలో 'మోదీ గిఫ్ట్' పేరుతో సైకిళ్ల పంపిణీ షూరు...
- సీఎస్సార్ ఫండ్స్ తో సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

- తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు
- సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



న్యూఢిల్లీ, జూలై24 (వెలుతురు): కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని



## ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను...

- వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం
- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
- ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

- అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు
- చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం
- అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన





## రష్యాలో ఘోర విమాన ప్రమాదం

- గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం
- 49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు



(మొదటి పేజీ తరువాయి..)

## కేంద్ర పెట్రోలియం సహజ వాయువు విభాగ మంత్రి హారదీప్ సింగ్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లను కలిసిన ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**న్యూఢిల్లీ వెలుతురు జూలై 24:**
కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ ఎమ్మెల్యే కేంద్ర పెట్రోలియం సహజవాయువు విభాగ మంత్రి హారదీప్ సింగ్, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లను ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు ఢిల్లీ లో కలిశారు, ఇంటింటికి సహజవాయువు గ్యాస్ పైపు లైన్ ఏర్పాటు, ద్విచక్ర వాహనాలలోనూ సహజవాయు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు నెలకొల్పాలని కోరారు. అదేవిధంగా ఆర్మూర్ నిర్మల్ రైల్ మార్గానికి సర్వే పూర్తి చేయించి నిధులు విడుదల చేయాలన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న వంతెనలకు పూర్తి నిధులు కేటాయించాలని విన్నవించారు. ఆయా సమస్య లపై మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎంపీ, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. వీరితోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ముస్తాపూర్ అశోక్ ఉన్నారు.

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

**లండన్,జూలై24( వెలుతురు):**
భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ- పాత్ర అద్భుతం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.

## ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను...

**వైరా వెలుతురు జూలై 24:**
ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని... వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు.

రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

## ఆ ఒక్కడి ఆనందం.... వేల మందికి బడి'బాట'గా మారింది

- రాష్ట్రవ్యాప్తంగా సైకిళ్లు కావాలంటూ విద్యార్థుల నుండి వస్తున్న డిమాండ్లు
- నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న ప్రజా ప్రతినిధులపై వస్తున్న ఒత్తిళ్లు

**కరీంనగర్ వెలుతురు జూలై 24:**



ఆ ఒక్కడి కళ్లలో ఆనందం.....20 వేల మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఆ ఒక్కడి పేదరికం...వేల మంది పేద విద్యార్థులకు బడి దారి చూపింది. సైకిల్ తొక్కుతూ స్కూల్ కు వెళ్లాలనే కోరిక బలంగా ఉన్నా కొనే స్థోమత లేక స్కూల్ మానేసి మానసిక బాధను అనుభవిస్తున్న ఆ పిల్లవాడి కోరికను సఫలం చేసిన క్షణాన ఒక్కసారిగా అమ్మలా పెనవేసుకుని ఆ పిల్లవాడు చిరునవ్వుతో చిందించిన దరహాసం...ఇయాళ వేలాది మంది విద్యార్థుల ఆనందానికి సైకిల్ చక్రమైంది. ఆ పిల్లవాడు ఎవరంటే నిర్మల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామమైన బామినిలో తల్లిదండ్రులను కోల్పోయి ముసలి అవ్వతో ఉంటూ అత్యంత పేదరికం అనుభవిస్తూ మానసిక రోగిగా మారిన 11 ఏళ్ల పిల్లాడు రాంచరణ్. ప్రజాసంగ్రామ యాత్రలో 1650 కి.మీల పాదయాత్ర చేసిన బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా ఆ గ్రామానికి వెళితే ఆ ఇంటి తలుపు తట్టగా మొట్టమొదట కన్పించిన దృశ్యం ఆ పిల్లవాడి మానసిక స్థితి. అందరూ అతనిని పిచ్చోడిగా చూస్తే... అతనితో మాట్లాడిన కాసేపటికే అతను పిచ్చోడు కాదు, సైకిల్ పై స్కూల్ కు వెళ్లాలనే కోరిక తీరక పిచ్చివాడిగా మారరని. సైకిల్ కొనిస్తే స్కూల్ కు వెళ్లి చదువుకుంటావా? అని అడిగితే ఆ పిల్లవాడు ఇచ్చిన జవాబు... నేరుగా షాపుకు తీసుకెళ్లి సైకిల్ కొనిచ్చిన బండి సంజయ్ ను ఆ పిల్లవాడు అమ్మలా పెనవేసుకుని ముద్దుపెడుతూ చిందించిన చిరునవ్వు... బండి సంజయ్ మనసులో బలంగా నాటుకుపోయింది. దాని ఫలితమే రెండోసారి ఎంపీగా గెలిచిన వెంటనే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. వాస్తవానికి బండి సంజయ్ స్వతహాగా ధనికుడు కాదు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. హిందుత్వమే ప్రాణంగా బతుకుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ తన వద్దకు వచ్చే వాళ్లకు లేదు అనుకుండా చేతనైనంత సాయం చేసేంతటి వ్యక్తిత్వం కలిగిన మానవత్వం పరిమళించే నాయకుడు బండి సంజయ్. అందుకే ఆ పిల్లవాడి కళ్లల్లో ఆనందంతో ఎట్లాగైనా ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులందరికీ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. రెండోసారి ఎంపీ కావడం, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తన వద్దకు వచ్చే పలు సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారంతో సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) ఫండ్స్ తో "మోదీ గిఫ్ట్" పేరుతో 20 వేలకు పైగా సైకిళ్లను కొనుగోలు చేసి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సైకిళ్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు, అవినీతి ఉండకూడదని, నేరుగా విద్యార్థులకే అందాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో ఎంత మంది టెన్త్ చదివే విద్యార్థులున్నారు? గ్రామాలు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లాల వారీగా జాబితాను సేకరించి ఆ మేరకు సైకిళ్లను ఆయా పాఠశాలలకు పంపి విద్యార్థులకు అందజేసే బాధ్యతను అధికారులతోపాటు పార్టీ పక్షాన ఒక ప్రతినిధిపై ఉంచారు. అందులో భాగంగా ఈనెల 9న కరీంనగర్ నియోజకవర్గంలో, 15న సిరిసిల్ల జిల్లాలో, 17న హుజూరాబాద్ లో వేలాది సైకిళ్ల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయ్యింది. రేపు (శనివారం) హుస్నాబాద్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్ నియోజవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, శిశు మందిర్ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేసే కార్యక్రమం దాదాపుగా పూర్తయ్యింది. గత పక్షం రోజుల నుండి ఈ కార్యక్రమం ఆయా నియోజకవర్గాల్లో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సైకిళ్లు తీసుకున్న విద్యార్థులు ఏమంటున్నారు? ఆ సైకిల్ వల్ల ఏమైనా ప్రయోజనం కలుగుతోందా? హాజరు శాతంపై టీచర్లు ఏముంటున్నారు? అట్లాగే సైకిల్ పై స్కూల్ కు పంపుతున్న తల్లిదండ్రులు ఏమనుకుంటున్నారు? వారి మనోభావాలు ఎలా ఉన్నాయనే దానిపై కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి టెన్త్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కదిలిస్తే ఆశ్చర్యపోయే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

ఆశ్చర్యపోయే విషయం ఏమిటంటే... బండి సంజయ్ చేస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ప్రభావం చూపుతోంది. తమకు కూడా సైకిళ్లు ఇవ్వాలంటూ తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోని ప్రజా ప్రతినిధులపైన, అధికారులపైనా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒత్తిడి తెస్తున్నారు. "ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదని, సీఎస్సార్ ఫండ్స్ తో బండి సంజయ్ సొంతంగా చేపట్టిన సేవా కార్యక్రమమని ఎంత చెప్పినా ప్రజలు వినడం లేదు. ఏం చేయాలో మాకు పాలుపోవడం లేదు"అంటూ పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం చెప్పడం గమనార్హం.

**రోజూ స్కూల్ కు వెళుతున్నాం : విద్యార్థుల ఆనందం**

"సార్...మా ఇంటి నుండి స్కూల్ కు చాలా దూరం. అంత దూరం నడిచి వెళ్లే సరికి రోజూ స్కూల్ కు లేట్ గా వెళ్లేవాళ్లం. తిట్లు పడేవి. ఒక్కోరోజు స్కూల్ కు వెళ్లడమే మానేసేవాళ్లం. కానీ బండి సంజయన్న మాకు సైకిల్ ఇచ్చిన తరువాత నుండి మేం ప్రతిరోజు స్కూల్ కు పోగలుగుతున్నాం. స్కూల్ స్టార్ట్ కావడానికి ముందే వెళుతున్నాం. అంతేకాదు, స్కూల్ టైం అయిపోయిన వెంటనే కాసేపు ఊరంతా సైకిల్ తొక్కుతూ ఎంజాయ్ చేస్తున్నాం. సైకిల్ వల్ల వచ్చే ఆ కిక్కే వేరన్నా"అని విద్యార్థులు తమ సంతోషాన్ని పంచుకుంటున్నారు.

"సార్...మావి రెక్కాడితే డొక్కాడని బతుకులు. కూలికి వెళితే ఇల్లు గడవదు. అట్లాంటిది మా పిల్లలకు రోజూ బడికి పంపి బాగా చదివించాలని ఉండేది. ఇంటి నుండి స్కూల్ దూరం కావడంతో పిల్లలను రోజు ఆటోలో, బస్సుల్లో పంపడానికి పైసలుండేవి కావు. వాళ్లు నడిచి కిలోమీటర్ల కొద్ది నడిచి వెళుతుంటే గుండె తరుక్కుపోయేది. బండి సంజయన్న పుణ్యమా? అని మా పిల్లలకు సైకిళ్లు వచ్చినయ్. ఇప్పుడు మా పిల్లలు రోజూ పొద్దున్నే లేచి మేం చెప్పకుండా రడీ అయిపోయి రయ్ రయ్ అంటూ సైకిల్ తొక్కుకుంటూ ఠంచన్ గా స్కూల్ కు వెళుతున్నారు. స్పెషల్ క్లాస్ లకు హాజరై ఇంటికి వస్తున్నారు. వాళ్ల ఆనందం చూస్తుంటే మా బాధలన్నీ మర్చిపోతున్నం"అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంతో చెబుతున్నారు.

"సార్... వాస్తవానికి మొన్నటి వరకు టెన్త్ విద్యార్థుల హాజరు సరిగా ఉండేది కాదు. స్పెషల్ క్లాసులకు కూడా హాజరయ్యే వాళ్లు కాదు. ప్రతి ఏటా ప్రభుత్వ స్కూళ్లలో డ్రాపవుట్స్ సంఖ్య పెరిగేది. సైకిళ్లు వచ్చాక టెన్త్ విద్యార్థుల్లో చాలా మార్పు వచ్చింది. ఠంచన్ గా స్కూల్ వస్తుండటంతో హాజరు శాతం చాలా మేరకు పెరిగింది. స్పెషల్ క్లాసులకు అటెండ్ అవుతున్నారు. డ్రాపవుట్స్ కూడా తగ్గే అవకాశముంది. దీంతోపాటు వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి"అని ప్రభుత్వ ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లతోపాటు సంబంధిత ఉన్నతాధికారులు, పోలీసులు, విద్యాశాఖ అధికారులంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ ను అభినందిస్తున్నారు. "విద్యార్థుల మొట్ట మొదటి ఆస్తి సైకిల్. అట్లాంటి ఆస్తిని అందజేస్తున్న బండి సంజయ్ ను విద్యార్థులు ఎన్నడూ మర్చిపోలేరు"అని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. "సైకిల్ చదువుకే కాదు. వ్యాయమానికి కూడా ఎంతో ఉపయోగం. ఈరోజుల్లో వ్యాయమం లేకుండా అనారోగ్యాల బారిన పడుతున్న విద్యార్థులకు సైకిల్ ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈ విషయంలో కేంద్ర మంత్రి చేస్తున్న క్రుషి అభినందనీయం" అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వ్యాఖ్యానించడాన్ని పరిశీలిస్తే సైకిళ్ల పంపిణీ ఎంతటి చక్కటి ఫలితాలను ఇస్తుందో అర్థం చేసుకోవచ్చు.

# క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

**అమరావతి,జూలై24( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటును క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఏఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్రబాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్రతో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం ఆదేశించారు. దీనితో పాటు- అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐని కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి అధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ -టె-క్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## వర్షాల వేళ గర్భిణికి అవస్థలు

**- పురిటి నొప్పులు రావడంతో భుజాలపై వాగు దాటించిన పెద్దలు**

**ములుగు,జూలై24( వెలుతురు):**
సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న వైనం మరోటి వెలుగులోకి వచ్చింది. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు వాళ్ల కష్టాలు వర్ణణాతీతం. గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులుఆమెను ఎత్తుకుని వాగు దాటించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధి అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి కృష్ణవేణి అనే మహిళ నిండు గర్భిణి. ఆమెకు గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటు-ంబసభ్యులు, గ్రామస్థులు ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగులో ఆ మహిళను భుజాలపై మోసుకుంటూ వెళ్లి వాగు దాటించారు. ఈ సీజన్‌లో ఆస్పత్రికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. అక్కడికి చేరుకోవాలంటే మాత్రం అల్లిగూడెం- నర్సాపూర్ మార్గమధ్యలో ఉన్న కిన్నెరసాని వాగు దాటాల్సిందే. ప్రభుత్వం ఇప్పటి-కై-నా స్పందించి ఈ వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

## మిడ్ డే మీల్స్ నిధులు క్లియర్ చేశాం

- వంట కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్ హామీ
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి కార్మికులు



**న్యూఢిల్లీ వెలుతురు జూలై 24:**
పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణకు సంబంధించిన నిధులను కేంద్రం ఇప్పటికే విడుదల చేసిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. తెలంగాణలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మిక సంఘం నాయకులు న్యూఢిల్లీలో గురువారం రోజున ధర్మేంద్ర ప్రధాన్ తోపాటు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లను వేర్వేరుగా కలిశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ ఈ మేరకు మంత్రులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పెండింగ్ నిధుల అంశాన్ని సంఘం నాయకులు ప్రస్తావించగా ధర్మాన్ ప్రదాన్ బదులిస్తూ నిధులన్నీ క్లియర్ చేశామని, కేంద్రం వద్ద పెండింగ్ లేదని తేల్చి చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం రూ.17 వేలకు పెంచాలని, కార్మిక చట్టం కింద సామాజిక భద్రత, ESI, PF వసతులు కల్పించాలని కోరగా, ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తో తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశం..



**న్యూఢిల్లీ వెలుతురు జూలై 24:**
తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన సర్వే ఎంపైరికల్ డేటా ఆధారంగా స్థానిక సంస్థలు,విద్యా , ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభ లో చేసిన చట్టం గవర్నర్ నుండి రాష్ట్రపతి దగ్గర కి పంపిన బిల్లు ,అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కేబినెట్ తీర్మానం అనంతరం గవర్నర్ వద్దకు ఆర్డినెన్స్ రిజర్వేషన్లపై భవిష్యత్ కార్యాచరణ పై తెలంగాణ కాంగ్రెస్ నేతల సుదీర్ఘ సమావేశం సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,వాకిటి శ్రీహరి ,ఎక్స్పర్ట్ కమిటీ మెంబెర్స్ కంచె ఐలయ్య ఇతర ముఖ్య నేతలు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష



**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):**
రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు–ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు–లో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

## జువైనల్ హోం నుంచి ఐదుగురు బాలుర పరార్

**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**
నగరంలోని సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని జువెనైల్ హోం నుంచి ఐదుగురు బాలురు పరారయ్యారు. ఈనెల 21న రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. 16–17 ఏళ్ల వయసున్న వీరిలో ఇద్దరు ఏపీకి చెందినవారు కాగా.. ముగ్గురు తెలంగాణ వాసులు. రాత్రి భోజన సమయంలో సిబ్బంది కళ్లుగప్పి ఈ ఐదుగురు బాలురు గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకి వెళ్లారు. వీరి కదలికలు సిబ్బందికి కనబడకుండా మరో ఇద్దరు అడ్డుగా నిల్చున్నారు. దీంతో పథకం ప్రకారం.. మొదటి అంతస్తులోని గేటు తాళం విరగొట్టి పైనుంచి దూకి పారిపోయారు. బాలుర పరారీపై సంబంధిత అధికారి ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలోనే సంక్షేమం

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం వెలుతురు జూలై 24:**
ఖమ్మం నగరంలోని 59వ డివిజన్, 60వ డివిజన్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దానవాయిగూడెంలోని కార్తికేయ ఫంక్షన్ హాల్లో 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఉచిత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ మూడు డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించామని, విడతల వారీగా లబ్ధిదారులకు రూ. 5 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఆడబిడ్డ ఇల్లు రాలేదని బాధపడొద్దని, రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక ఈ మూడు డివిజన్ల పరిధిలో రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులకు సుమారు రూ. 23 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం చేయనిది, మన ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, టీపీసీసీ మహిళా కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పాత్రికేయుల సంక్షేమం కోసం
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 24:**
ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార ప్రత్యేక కమిషనర్ ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా







నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు. అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గురువారం రోజున ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, మరియు 99TV చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా DRDA పిడి శ్రీలత పాల్గొని DRDA విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, TUWJ రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీంపాషా, కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రష్యాలో ఘోర విమాన ప్రమాదం

**మాస్కో,జూలై24( వెలుతురు):**
రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు– వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు– అధికారులు నిర్ధరించారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్–24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణించి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది.

రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

# సంపాదకీయం..

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళు ్లగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం.

తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

- ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు



**ముంబయి,జూలై24( వెలుతురు):** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ మరియు ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

## ప్రముఖ నేత్ర వైద్యుడు నాం పెరుమాళ్ కన్నుమూత



**మధురై, జూలై24(వెలుతురు):** మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి చైర్మన్ పి.నాంపెరుమాళ్ సామి(85)గురువారం మరణించారు. 1940 జూలై 9న తేని జిల్లాలోని వ్యవసాయ నేపథ్యం ఉన్న ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన ఆయన మధురై మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లారు. ఆయన దేశంలోనే మొట్టమొదటి రెటీనా నిపుణుడు. ఆయన సొంత వెంచర్‌ను ప్రారంభించే ముందు మధురైలోని ఎర్స్కిన్ హాస్పిటల్ (ప్రస్తుతం ప్రభుత్వ రాజాజీ హాస్పిటల్ అని పిలుస్తారు)లో ప్రాక్టీస్ చేశారని ఆయన పెద్ద కుమారుడు ఎన్.వెంకటేష్ ప్రజ్ఞ అన్నారు. డాక్టర్ నాంపెరుమాళ్ సామి నేత్ర వైద్య రంగంలో చేసిన అపారమైన కృషికి 2007లో పద్మశ్రీని అందుకున్నారు. ఆయన తన విశిష్టమైన మరియు సుదీర్ఘ కెరీర్‌లో అనేక అవార్డులను అందుకున్నారు. జూలై 25(శుక్రవారం) తేని జిల్లాలోని అంబసముద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య నాచియార్, ఇద్దరు కుమారులు వెంకటేష్ ప్రజ్ఞ, విష్ణు ప్రసాద్ ఉన్నారు.

## శ్రద్ధ - విశ్వాసం - నిశ్చల భక్తి

### - మూల సూత్రాలు

ప్రారంభం: భక్తి పథానికి తొలి మెట్టు
భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి చెప్పిన తొలి పదాల్లో ఒకటి –

**“శ్రద్ధావాన్ లభతే జ్ఞానం” (చ. 4, శ్లో. 39)**

అంటే శ్రద్ధగలవాడు జ్ఞానాన్ని పొందుతాడు.
ఈ ఒక్క మాటే – భక్తియోగానికి బలం.
శ్రద్ధ, విశ్వాసం, నిశ్చలత – ఇవి భక్తి మార్గంలో మనిషిని గమ్యానికి చేర్చే మూడు దివ్య చక్రాలు.

1. శ్రద్ధ – ఆధ్యాత్మిక ప్రయాణానికి బీజం

శ్రద్ధ అనేది కేవలం ఆసక్తి కాదు – అది ఒక తీక్షణమైన ఆంతరమైన ఆహ్వానం.
శ్రద్ధతో మనస్సు ఏదైనా విషయాన్ని స్వీకరిస్తే, అది అంతరంగానికి జొచ్చే మార్గం ఏర్పడుతుంది.
భగవాన్ పై శ్రద్ధ ఉన్నంత మాత్రానే, మనం అతనిని గుర్తించగలము.
అంతే కాదు – గురువు, శాస్త్రం, సాధనపై శ్రద్ధ కలిగినవారే ఆ మార్గంలో నిలదొక్కగలరు.
శ్రద్ధా ప్రబోధినీ ముక్తిః ు శ్రద్ధ వల్లనే ముక్తికి మార్గం.

**శంకరాచార్యులు వివేక చూడామణిలో శ్రద్ధకు అర్థాన్ని ఇలా చెప్పారు:**

“శాస్త్రస్య గురువాక్యస్య సత్యబుద్ధ్యవధారణా?
సా శ్రద్ధా కత్యతే సద్భిర్యయా వాస్తు ఉపలభ్యతే?”
**అర్థం:** శాస్త్రం, గురువులు చెప్పిన వాక్యాలను నిజమైనదిగా అంగీకరించటం – అదే శ్రద్ధ.

2. విశ్వాసం – ఆత్మకి అడ్డుకోలేని శక్తి

విశ్వాసం అనేది చూసిన తరువాత కలిగేది కాదు,
అది చూసే ముందు కలిగే దీపం.
ఈ విశ్వాసం లేకుండా భగవానుడు భక్తుని హృదయంలో ప్రవేశించడు.
తులసీదాస్ స్వయంగా అన్నాడు –
“విశ్వాసబల సీతారామ్ రామవిరహం భయ నాశే?”
మన భయాలను హరించేది భగవంతుడు, కాని మన విశ్వాసంతోనే ఆయన మనల్ని చేరతాడు.
విశ్వాసం ఉంటే,ఆలస్యం భయపడదు,పరీక్షలు అడ్డంకులు భయపెట్టలేవు.. ప్రత్యక్షం గా చూడకపోయిన నమ్మకము తగ్గదు.

3. నిశ్చల భక్తి – అలలేని సరస్సు వలె

నిశ్చల భక్తి అంటే ఏమిటి?
భగవంతునిపై మన ప్రేమ, మన ధ్యానం, మన నమ్మకం – ఏ పరిస్థితుల్లోనూ తారుమారు కాకపోవడమే.
నిశ్చల భక్తికి మకుటం వేసిన పాత్ర ప్రహ్లాదుడు.
తండ్రి హిరణ్యకశిపుడు ఎంత ఘోరమైన హింసలు చేసినా, అతడి భక్తి బలంగా నిలిచి భగవంతుడిని ప్రత్యక్షింపజేసింది.
“నామజపం – లోకనిందల మధ్యలోనూ, నరలోకంలోనూ, నరకంలోనూ ఆగకపోతే..
అది నిశ్చల భక్తి.”
ఈ భక్తికి ఎదురే లేదు. ఇది ఫలితాన్ని ఆశించదు,
ఇది కలుసుకోవాలన్న తపనతో నిండిన ప్రేమ.

**మూల సూత్రాలు**

1. శ్రద్ధా మయి భవతు – శ్రద్ధ నా స్వభావమవుతుంది
2. విశ్వాసః అమోఘః – విశ్వాసం వ్యర్థం కాదు, ఫలితమిస్తుంది
3. భక్తిః స్థిరా మమ – నా భక్తి నిలకడగా ఉంటుంది
4. న భయం భక్తాయ – భక్తునికి భయం లేదు



పూర్ణిమ పసుమర్తి

5. గురు-శ్రుతి-మనస్సు త్రయం ఏకబద్ధమైతే, భగవత్ అనుభూతి సిద్ధిస్తుంది

**ఉపసంహారం:** శ్రద్ధ నుండి భక్తి వరకూ ఒక స్వచ్ఛంధ ప్రవాహం
శ్రద్ధ నుంచి విశ్వాసం... విశ్వాసం నుంచి నిశ్చల భక్తి.
నిశ్చల్ భక్తి నుంచి భగవద్ సాక్షాత్కారం.
ఈ మూడు ఒకదానితో ఒకటి సమ్మిళితమై ఉండాలి. శ్రద్ధ గలవాడు విశ్వాసంతో ముందడుగు వేస్తాడుబీ విశ్వాసంతో పయనించినవాడు నిశ్చల భక్తిని పొందుతాడు.
ఈ మూడు సూత్రాలు కలిసినపుడే, ఒక సాధకుడి హృదయం లోకాన్ని మరిచి, భగవత్ ఆనందంలో లీనమవుతుంది.
“శ్రద్ధతో మార్గం కనిపిస్తుంది
విశ్వాసంతో నడక పటుత్వం పొందుతుంది
భక్తితో గమ్యం చేరుతుంది..”

## ముంబయి బాంబు పేలుళ్ల కేసు

### మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే







**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):** 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించరాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులను జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్టర్న్ లోకల్ రైళ్లలో జులై 11, 2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ ట్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆ÷ూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది. ఈ కేసు భారత న్యాయ వ్యవస్థలో ఉగ్రవాద ఆరోపణలు, దర్యాప్తు పద్ధతులపై మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- **దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా**
- **ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం**
- **ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి**
- **ఇన్వెస్టోపియా గ్లోబల్ సమ్మిట్‌లో ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**
తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో మాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024–25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు–(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్–జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ – 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ–.. ఫిన్టెక్, క్లైమేట్‌టె–క్, స్మార్ట్ మొబిలిటీ– ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ– సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు– పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టు–బడులు పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

- **అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం**
- **కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ**



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**
శ్రీశైలం జలాశయం నిండక ముందే వచ్చిన వరదను వచ్చినట్టే నీటిని తరలించుకుపోతున్న ఏపీ దృష్టి ఇప్పుడు నాగార్జున సాగర్ పై పడిందని, కేఆర్ఎంబీ అనుమతి లేకుండా తాగు అవసరాల పేరుతో సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసుకున్నారు. దీనిపై తెలంగాణ కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. 2023 నవంబర్ 30న ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏపి అధికారులు పోలీస్ బలగాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై దౌర్జన్యంగా ప్రవేశించి ఏపీ వైపు నుంచి 13 గేట్లు– తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వాణ పై తెలుగు రాష్ట్రాల మధ్య వివాద రగిలింది. సాగర్ ప్రాజెక్టు సమస్యను పరిష్కరించేందుకు కేఆర్ఎంబి కృష్ణా రివర్ యాజమాన్యం బోర్డు రంగంలోకి దిగింది. నీటి వాటాల వాడకంపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సద్దుమణిగేలా నీటి ఇరు రాష్ట్రాలకు నీటి వాటాలు కేటాయింపు నిర్వహించారు. దీంతోపాటు– ప్రాజెక్టు నిర్వహణ విషయంలో సైతం ప్రాజెక్టు 26 గేట్లలో తెలంగాణ వైపున్న13 గేట్లను తెలంగాణ అధికారులు ఏపీ వైపు ఉన్న 13 గేట్ల నిర్వహణ ఆయా రాష్ట్రాల అధికారులే మైం–టైన్ చేసేలా కేఆర్ ఎంబీ ఆదేశాలను జారీ చేసింది. అప్పటినుంచి భద్రత విషయంలో కేంద్ర సీఆర్పీఎఫ్ బలగాలు నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 18 నెలల పాటు– ఇటు– తెలంగాణ అటు– ఏపీ వైపు భద్రత బలగాలు డ్యాం పై విధులు నిర్వహించారు. సాగర్ ప్రాజెక్టు పై నెలకొన్న ప్రాజెక్టు నిర్వహణ, భద్రత, నీటి వాటాల పంపకం, మరమ్మతుల వంటి విషయంలో కేఆర్ ఎంబీ తీసుకుని నిర్ణయాలకు ఆదేశాలకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి పని చేస్తున్నాయి. కానీ తాజాగానిన్న ఏపీ అధికారులు కేఆర్ ఎంబీ నిబంధనలను ఉల్లంఘించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు అక్రమంగా నీటిని వదిలారు. దీంతో మరోసారి తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం రేకెత్తింది. సాగర్ కుడి కాల్వకు అక్రమ నీటి తరలింపును వెంటనే ఆపాలని కోరుతూ తెలంగాణ ఇరిగేషన్ అధికారులు కృష్ణా రివర్ బోర్డు కు ఫిర్యాదు చేశారు.

# ఘనంగా మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు...

### గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాగ్ లు, ఇండోర్ క్రీడా సామాగ్రి అందజేత..





**కూకట్ పల్లి జూలై 24 వెలుతురు:**
తెలంగాణ మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని బాగ్ అమీర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, విద్యార్థులు స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి,గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, ఇండోర్ క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కేటీఆర్ తన నాయకత్వ విజ్ఞానంతో, ప్రత్యేక దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, తెలంగాణను ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా చేశారని అన్నారు. కేటీఆర్ కి ఆయురారోగ్యాలు, సంతోషాలు, విజయాలు చేకూరాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో ఆయన మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, తీగల కృష్ణారావు, బాబు, జగదీష్ గౌడ్, రవీందర్రావు, నరహరి, హరీష్, విష్ణు, సంతోష్, మాధవి రెడ్డి, శైలజ ,అనిత, రాధిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించిన డాక్టర్ బి రవీంద్ర నాయక్ వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్







**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 24:**
వర్షాకాలంలో వచ్చే సీజన్లో వ్యాధులను అరికట్టేందుకు, సిబ్బందిని సమాయత్తం చేయడానికి , రాష్ట్ర వైద్య సంచాలకులు డాక్టర్ బి.రవీంద్ర నాయక్ గురువారం రోజున కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. వర్షాకాలంలో దోమల, ఈగల ప్రభావం వల్ల, త్రాగునీరు కలుషితం అవుతుంది అని, పరిసరాలు అపరీ శుభ్రంగా మారి, అనేక వ్యాధుల కు కారణమవుతుందని, అలాగే వివిధ రకాల దోమల ద్వారా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వ్యాపు వ్యాధి మరియు ఫైలేరియా వ్యాధి వస్తుందని, నీరు కలుషితము అవ్వడం వలన డయేరియా, కలరా మరియు టైఫాయిడ్ మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అందువల్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండి, వైద్య సేవలు అందజేయాలని సూచించారు. మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా లేదో గమనించారు . అక్కడ ఉన్న సిబ్బందితో చర్చించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో మాట్లాడి వారికి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో విచారించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులపై గ్రామాలు మరియు పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి కేంద్రాల లో ఎక్కడ సమావేశాలు జరిగిన, తమ సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా, చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సీజన్లో వ్యాధులు ప్రబలినట్లు తెలిస్తే, వెంటనే వైద్య బృందాలు సందర్శించి , అక్కడ వైద్య పరమైన చర్యలు తీసుకుంటారు అని డాక్టర్ రవీంద్ర నాయక్ తెలిపారు. జిల్లా వైద్య అధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు , కొండాపూర్ సూపరి%శీ%డెంట్ మరియు జిల్లా మాస్ మీడియా అధికారి కే. శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 2 లక్షల రూపాయల ఎల్ఓసి ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జూలై 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని హెూతి బి గ్రామానికి చెందిన కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. మెరుగైన చికిత్స నిమిత్తం జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు, పాక్స్ చైర్మన్ మచ్చేందర్ లు ఇట్టి విషయన్నీ స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు దృష్టికి తీసుకోరాగా తక్షణమే స్పందించిన వారు కిష్టమ్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 2 లక్షల విలువగల ఎల్ఓసి ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంధర్భంగా లబ్దిదారుని కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు, మండల పార్టీ అధ్యక్షునికి, పాక్స్ చైర్మన్ కు, బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, మొగుడం పల్లి మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్, జహీరాబాద్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్, మాజీ సర్పంచ్ లు విజయ్, చిన్న రెడ్డి, జగదీష్, అబ్రహం, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు సయీద్, పెంట రెడ్డి, చెంద్రకాంత్ రెడ్డి, పర్వేజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ శంకర్, బస్వారాజ్, ప్రభాకర్, వీర్ శెట్టి, శ్రీనివాస్, రాజు, అభిషేక్ రెడ్డి, రాతోడ్ భీమ్ రావు నాయక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ గురువారం రోజున హైదరాబాద్లో పనిచేస్తున్న అధికారులు లాగా సమస్యలపై మరియు చర్చించేందుకు సంఘటితం కావాలని జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ కార్యదర్శి ఏమే ఖాదర్ ట్రెజరర్ ఎంవి రమణ తెలియజేశారు

**హైదరాబాద్ వెలుతురు జూలై 24:**

## బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జూలై 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, అల్లీపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ రావుఫ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
ఇట్టి విషయాన్ని మాజీ కౌన్సిల్లర్ అబ్దుల్లా, అల్లీపూర్ గ్రామ నాయకులు, శంకర్ పటేల్, దీపక్ అప్పి, ప్రవీణ్ మెస్సి లు స్థానిక శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు దృష్టికి తీసుకోరాగా తక్షణమే స్పందించిన వారు అబ్దుల్ రావుఫ్ కి మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1 లక్ష 50 వేల రూపాయల విలువగల ఎలసి ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారుని కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించి బీపీ షుగర్ టెస్ట్ చేసి వారికి ఉచిత మందులు ఇచ్చిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 24:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని దత్త నగర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో భాగంగా బీపీ షుగర్ టెస్ట్ చేసి వారికి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది మరియు టిబి సంబంధిత టెస్టులను చేసి అవసరమైన వారికి కింగ్ కోఠి హాస్పిటల్ పంపించి ఎక్స్రే తీయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో దోమలు కూడా యూపీహెచ్సీ డాక్టర్ భువనేశ్వరి, సిస్టర్ కిరణ్మయి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, జైస్వాల్, బస్తీ వాసులు తుల్జారాం, రఘు, చింటూ తదితరులు పాల్గొన్నారు



# నామాల బాలస్వామి సంస్మరణ సభను జయప్రదం చేయండి!

**- కులనిర్మూలనా పోరాట సమితి పిలుపు!!**




**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 24:**
జులై 26 నాడు అచ్చంపేట టి ఎన్ జి ఓ సమావేశ మందిరం లో మధ్యాహ్నం రెండు గంటలకు జరుగు నామాల బాలస్వామి సంస్మరణ సభను జయప్రదం చేయాలని కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ముద్దునూరి లక్ష్మినారాయణ,నాగర్ కర్నూలు జిల్లా కో-కన్వీనర్లు మంతటి పర్వతాలు,అన్నెపాకులసురేష్,ఎడ్ల సుల్తాన్,పెరుముల అనంతరాములు,చెవ్వ మల్లేష్ లు ఒక ప్రకటనలో కోరారు.జులై 17 (కారంచేడు) నుండి ఆగస్టు 06 (చుండూరు) వరకు వాడవాడలో దళిత మృతవీరులను స్మరించుకుందామని కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కమిటి ఆదేశాల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లాలో పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోలు గ్రామంలో ఊరి దొరల దౌర్జన్యాన్ని ప్రశ్నించి, ప్రతిఘటించి తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకున్న నామాల బాలస్వామిని కుట్ర పూరితంగా హత్యచేయించిన బాదం శ్రీను ఒక మనువాద భాజపా నాయకుడు. ఊరిలో గడ్డి వాములు తలగవడుతున్న సందర్భాన్ని బాలస్వామి హత్యకు ఉపయోగించుకున్న బాదం శ్రీను. బాలస్వామి మంత్రాలు చేసి గడ్డివాములు తగులబెడుతున్నాడని ప్రజల్లో ప్రచారం చేయించాడు. ముందస్తు పథకం ప్రకారం తన మనువాద మూకలతో బాలస్వామి మీద దాడి చేయించాడు. గ్రామస్తులను పోగేసి అందరూ చూస్తుండగా కాలుతున్న గడ్డివములోకి విసిరేశారు. మంటలకు తాళలేక ఆ మంటల నుండి బయటికి వచ్చి గ్రామానికి చేరుకున్న బాలస్వామిని మళ్ళీ మంటల్లోకి నెట్టేశారు. అతను మళ్ళీ బయటికి రాకుండా నిచ్చెనతో అదిమిపట్టి పిట్టను కాల్చినట్టు, కాల్చి చంపారు. తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఆర్ఎస్ఎస్ హిందు మతోన్మాద హింసా కాండలు ఆనాడే తీవ్రస్థాయికి చేరాయి. ఈ హత్యకు వ్యతిరేకంగా కుల నిర్మూలనా పోరాట సమితి నాయకత్వంలో అన్ని దళిత, ప్రజా సంఘాల భాగస్వామ్యంతో పెద్ద ఐక్య పోరాటం నడిపింది. పాలకుల సహకారంతో తప్పించుకు తిరిగిన అసలు హంతకుడు బాదాం శ్రీను ప్రజల ప్రతిఘటనలో హతం అయ్యాడు. ఆత్మగౌరవ ప్రతిఘటనా పోరులో అసువులు బాసిన దళిత మృతవీరుల సంస్మరణ సభల్లో భాగంగా 26 జూలై రోజున అచ్చంపేటలో జరిగే నామాల బాలస్వామి సంస్మరణ సభకు ప్రజాసంఘాల నాయకులు,దళిత, కుల సంఘాల ప్రతినిధులు,ప్రజా కళాకారులు,ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళా సంఘాల బాధ్యులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు కోరారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు..





**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 24:**
బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, భవిష్యత్ నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమీనొద్దీన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జబ్బు నర్సయ్య యాదవ్, కౌన్సిలర్ అంతటి శివ, మాజీ కౌన్సిలర్ బెల్లి బాలరాజు, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, నాయకులు గంట్ల సురేష్, ఖలీల్ ఖాన్, తిరుపతి, శ్రీకాంత్, సాదిక్, సోషల్ మీడియా ఇంచార్జి పిల్లి బాలరాజు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ అభ్యర్థుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గణేష్.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 24**
తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం యాదాద్రి జిల్లా



అధ్యక్షుడిగా, రామన్నపేటమం, వెల్లంకి గ్రామానికి చెందిన తలారి గణేష్ నియమితుల య్యారు. ఆయన్ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కుమార్ నియామక ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలవాది పాండు, సెక్రటరీ లావుడ్యా అశోక్ లు తెలియజేశారు. గణేష్ మాట్లాడుతూ, బీఈడీ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. సంఘం తలపెట్టే ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. జిల్లాలో అందరినీ కలుపుకొని అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నకిరేకంటి అశ్విని ఉపేందర్, వడ్డేపల్లి రమణ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు నిర్వహించిన రాష్ట్ర తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సుర్వి యాదయ్య గౌడ్....





**చౌటుప్పల్ వెలుతురు జూలై 24:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవాలయం దగ్గర మొక్కలు నాటడం జరిగింది ఆందోల్ మైసమ్మ తల్లికి బోనం సమర్పించి పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేసి చూపించిన యువ నాయకుడు లగచర్ల రైతులకు అండగా ఉండి రైతుల భూముల జోలికొస్తే ఊకునేది లేదని తిరుగుబాటు ఉద్యమం నడిపించిన నాయకుడు హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లకులుస్తుంటే ప్రభుత్వాన్ని నిలదీసి పేద ప్రజలకు నేనున్నానని అండగా నాయకుడు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని అనేకసార్లు డిమాండ్ చేసిన నాయకుడు ప్రభుత్వాన్ని 6 గ్యారెంటీలు 420 ప్రభుత్వం అమలు చేయాలని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న ఇస్తున్న నాయకుడు అమలు చేయాలని ప్రశ్నిస్తున్న నాయకుడు కేటీఆర్ అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ప్రజల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రానికి రాబోయే కాలానికి ముఖ్యమంత్రి కావాలని ఆందోళన మైసమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం అధ్యక్షులు నలపరాజు రమేష్ చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజ్ గుడిమల్కాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మునుగోడు, జూలై 24 (వెలుతురు):**
మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గురువారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి,కేక్ కట్ చేసి,స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం మండల అధ్యక్షుడు మందుల సత్యం మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని దీమాను వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పనిచేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్,మండల నాయకులు పూల వెంకటేశం,జంగిలి సాంబయ్య,జక్కల లోకేష్,ఈద శరత్ బాబు, ఎడవల్లి సురేష్, బోయపర్తి సురేందర్, సింగం సైదులు,దోకూరి వేణుగోపాల్ రెడ్డి,బండారు శ్రీనివాస్,దోటి కరుణాకర్, కట్కూరి శంకర్,మేడి చంద్ర స్వామి,ఎల్లంకి యాదగిరి,రమేష్,బోయపర్తి సైదులు,పందుల సురేష్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# రావన్నపేటను నియోజకవర్గంగా సాధించు కుందాం అంటూ సాధన కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో షాప్ టు షాప్ కరపత్రాలు పంపిణీ.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 24**
పట్టణ కేంద్రంలో రామన్నపేటను పునర్విభజనలో భాగంగా నియోజకవర్గంగా ప్రకటించేంతవరకు అందరం సంఘటితమై పోరాడి సాధించుకుందామని, అన్ని వివరాలతో కూడిన కరపత్రాలను షాప్ టు షాప్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు రెబ్బస్ రాములు ,ప్రధాన కార్యదర్శి బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, మన రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అవకాశాలు,అర్హతలు ఉన్నాయని, పాత నియోజకవర్గమైనందున పునర్విభజనలో భాగంగా రామన్నపేట కే ఇచ్చే అవకాశం ఉన్నందున మనందరిస్పంద´నతో, కదిలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి మన రామన్నపేటని మనం కాపాడుకుందాం. అని, 1952లో ఏర్పడిన రామన్నపేట నియోజవర్గం 2008 వరకు 56 సంవత్సరాలు కొనసాగిందని, 2009లో రద్దయ్యిందని, తెలంగాణ రాష్ట్రంలో 119 సీట్లకు గాను



ఇంకా 34 కొత్త నియోజకవర్గాలు పునర్విభజన లో భాగంగా ఏర్పడతాయని అయితే పాత నియోజవర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. కావున మన రామన్నపేట కూడా ఇవ్వడానికి అవకాశం ఉన్నందున మరి మన నియోజకవర్గాన్ని మనం కాపాడుకుందామని, ఇంత ముందే వచ్చిన ఆర్డీవో ఆఫీసు,డిఎస్పి ఆఫీసు, మున్సిపాలిటీ వచ్చిన వాటిని కాపాడు కోలేకపోయామని , స్పందించేవారు లేక పోయాయని,రాచకొండ పరిధిలో ఉన్నటువంటి యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం నియోజకవర్గమైతే అన్ని రకాలుగా అబివృద్ధి చెందుతుందని, వ్యాపార లావాదేవీలు కూడా బాగా సాగె అవకాశాలు ఉన్నందున, ప్రజలంతా ఏకమై సకలజనుల మాదిరి మా రామన్నపేట మాకు కావాలని కొట్లాడి సాధించుకుందామని వారు అన్నారు.కరపత్రాలు పంపిణీ చేసిన వారిలో సాధన కమిటి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, వర్కాల గోపాల్, పరిటాల రవి, ప్రచార కార్యదర్శి జెట్టి శివప్రసాద్, ఉపాధ్యక్షులు బందెల అశోక్, ఎం.డి ఫజల్, గంగాపురం యాదయ్య ,గడ్డం యాదగిరి, ఎర్ర బిక్షపతి, బాలగోని నరసింహ,నర్సింహ్మ చారి, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్ల తొలి బోనం జాతర కరపత్రాల ఆవిష్కరణ



**మునుగోడు, జూలై 24 (వెలుతురు):**
ఈనెల 27న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ధర్వేశిపురం గ్రామంలో నిర్వహించే కుమ్మర్ల తొలి బోనం జాతరకు సంబంధించిన కరపత్రాలను బోనాల జాతర చైర్మన్ ఏడుకొండల వెంకటేశం గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ధర్వేశిపురం గ్రామంలో నిర్వహించే జాతరను జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మరులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిలువేరు సత్తయ్య, మండల కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడు దొమ్మాటి నరసింహ,యాసరాని శ్రీను,యాసరాని సత్యనారాయణ, దొమ్మాటి లింగస్వామి, దొమ్మాటి నాగేష్, దొమ్మాటి రాజు, ఖమ్మంపాటి అంజయ్య, ఏరుకొండ అంజయ్య, ఏరుకొండ స్వామి, కట్కూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 24**
లక్కాపురం 33/11kv సబ్ స్టేషన్ లో అదనపు 33kv ఫీడర్ ఏర్పాటు కోసం లైన్ స్టిన్నింగ్ చేస్తున్నారు. కావున తేదీ 25/07/25 మంగళవారం రోజున మద్యహన్నాం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల వ్యవసాయ ఫీడర్లు.11 kv లక్కాపురం ఫీడర్,. 11kv నిదానపల్లి ఫీడర్,. 11kv తుమ్మలగూడం ఫీడర్ మరియు 11kv ఇండస్ట్రియల్ (మైనింగ్) ఫీడర్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు, సహకరించగలరని, రామన్నపేట విద్యుత్ శాఖ ఏఈ ఎం. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# రామన్నపేట మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 24**
మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేదల పెన్నిధి మాజీ ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచ కాల్చి జన్మదిన,శుభాకాంక్షలు, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గోరిగే నరసింహ, ఎండి అమీర్, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, వివిధ గ్రామాల అధ్యక్షులు గర్దాస్ విక్రమ్, గంగుల రాఘవరెడ్డి, నాయకులు బండ ఉపేందర్ రెడ్డి, బొడ్డు అల్లయ్య, కేస వీరస్వామి, ముప్పిడి దయాకర్, జెట్టి శివ ప్రసాద్, బొడ్డుపల్లి రాజు, కంచి నరసింహ, ఎడ్ల రామచంద్రారెడ్డి, మోటి రవీందర్, జాల అమరేందర్ రెడ్డి, బొలుగుల కృష్ణ, ఎండి మోసబ్, శివరాత్రి



కుమార్, ఎండి అంజద్, కదారి శివ, వంగాల యాదయ్య, నోముల సైదులు, సింగం మల్లేశం, నల్ల సైదులు, ఎడ్ల సురేష్, వంగాల సంపత్, గట్టు శేఖర్, వంగాల బాబు, కుక్కు సాయి, మల్లేశం, రాజు, శ్రీకాంత్, శివ, గణేష్ సాయి, సైదులు, రాము, శంకర్, సత్తయ్య, యాదయ్య, శ్రీను, వెంకటేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- దర్శనం వేణు కుమార్.




**మునుగోడు, జూలై 24 (వెలుతురు):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బిజెపి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు,సంస్థాగత ఎన్నికల మండల కన్వీనర్ దర్శనం వేణు కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణు కుమార్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, మెజారిటీ ఎంపీటీసీ, జడ్పిటిసి,సర్పంచ్ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య,మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి ఎండెక్షన్ స్టౌ అందజేత



**తూప్రాన్, వెలుతురు జులై, 23:**
తూప్రాన్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి అవసరమైన విద్యుత్ ఇండెక్షన్ స్టౌ, గ్యాస్ పైపు, క్లిప్ లను గురువారం రోజు ఆసుపత్రి బాధ్యులు శ్రీ డాక్టర్ సచిన్ చందర్ గారికి సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ గారు అందజేశారు. ఆసుపత్రికి అవసరం అని తెలుసుకొని ప్రెస్టేజ్ కంపెనీకి చెందిన ఎలక్ట్రికల్ ఇండక్షన్ స్టౌ తో పాటు సురక్ష క్వాలిటీ పైపు, రెండు క్లిప్ లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సచిన్ చంద్ర మాట్లాడుతూ మానవీయత చాటి వ్యక్తిగత శ్రద్ధ తీసుకోని ఆసుపత్రికి అవసరం ఉన్న వస్తువులను అందజేసినందుకు ధన్యవాదములు తెలిపారు. అంతే కాకుండా ఇన్ వార్డ్ స్టాక్ రిజిస్టర్ లో డోనర్ పేరు సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ పేరు నమోదు చేసి రికార్డ్ భద్ర పరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వెంకట రమణ, యాదగిరి, కవిత, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సన్న వడ్ల కు 500 బోనస్ వెంటనే చెల్లించాలి

- మండల బిజెపి నాయకులు



**వెలుతురు నారాయణఖేడ్ జులై 24 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. రైతులు పండించిన సన్న వడ్ల కు ప్రభుత్వం వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. పూర్వ అధ్యక్షుడు కొన విట్టల్ లు పేర్కొన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఇచ్చిన విధంగా రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్ డబ్బులు 500 రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం మూడు మాసాల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన సన్న వడ్లకు ప్రభుత్వం చెప్పిన విధంగా వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిజేవైఎం అధ్యక్షుడు. బుగుడాల కృష్ణ.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కూచారం పరిధిలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేసిన ఎస్సై



**మెదక్ మనోహరాబాద్ వెలుతురు న్యూస్ :-**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం పరిధిలో జాతీయ రహదారిపై పారిశ్రామిక వాడ దగ్గర జిల్లా ఎస్పీ ఆదేశాల మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కూచారం గ్రామం యూటర్న్ నుండి ఇండస్ట్రియల్ ఫోర్ లేన్ ఏరియా కి రాంగ్ రూట్ లో వెళ్తూ ఎదురుగ వచ్చె వాహనాలకు ప్రమాదం కలిగించే విధంగా మనోహరాబాద్ పెట్రోల్ బంక్ దగ్గర రాంగ్ రూట్ లో అజాగ్రత్తగా నడుస్తున్న వాహనాలను పట్టుకొని 6 వాహనాలపై వాహన డ్రైవర్స్ ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి కోర్టుకి పంపించడం జరిగిందని తెలిపారు. ఇండస్ట్రియల్ ఫోర్ లేన్ ఏరియా కి వెళ్ళే వాహనదారులందరికీ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సరియైన మార్గంలో వెళ్లాల్సిందిగా ఆదేశించడం జరిగిందని లేని యెడల వారి పై చట్ట రీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తూప్రాన్ ఆర్డీవో



**మెదక్ వెల్దుర్తి వెలుతురు న్యూస్:**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో గురువారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి యూరియా స్టాక్ గురించి తనిఖి చేయడం జరిగింది. అక్కడ ఉన్న యూరియా స్టాక్ ను చెక్ చేసి సంబంధిత వాళ్లకు యూరియా స్టాక్ రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ అమ్మకూడదని ,యూరియా ను వ్యవసాయేతర పనులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షాపుల యాజమాన్యంను హెచ్చరించారు.

# పలకరింపులు, పరామర్శలు, పనుల పరిశీలన

- మీకు అన్యాయం జరిగితే జవాబుదారీతనం నాది
- ఏ పార్టీ లేదు న్యాయం ధర్మం ఎక్కడ ఉంటే రాజగోపాల్ రెడ్డి అక్కడ ఉంటాడు
- పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిటేషన్ సెంటర్
- అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించే బాధ్యత నాది
- తండాల్లో మార్నింగ్ వాక్ లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జూలై 24:**
యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలంలోని డాకు తండా, రాధానగర్ తండా, పోర్లగడ్డ తండాలో ఉదయం మార్నింగ్ వాక్ చేసుకుంటూ తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రదానంగా తండాలలో నెలకొని ఉన్న భూ సమస్యలు, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పింఛన్లు, రోడ్ నెట్వర్క్ సమస్యలు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు తండావాసులు.. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదని, గిరిజన తండాల్లో రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని త్వరలోనే అన్ని తండాలకు లింకు రోడ్లను ఏర్పాటు చేయిస్తానన్నారు.. కొడుకులకు చిన్న ప్రభుత్వ ఉద్యోగం ఉంటే గత ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తల్లిదండ్రులకు పెన్షన్లు ఇచ్చే విధంగా సీఎంతో మాట్లాడతానన్నారు.. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిడేషన్ సెంటర్ ను ప్రభుత్వంతోనైన లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నైనా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు...



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ని గెలిపిద్దాం

**- ఎన్నికల సన్నాహక కమిటీ ఇంచార్జి లక్ష్మారెడ్డి.**

**కరీంనగర్ వెలుతురు జూలై 24:**
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ని గెలిపించే విదంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎన్నికల సన్నాహక కమిటీ మండల ఇంచార్జి, కరీంనగర్ వెస్ట్ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గురువారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. గతం లో పనిచేసిన ఎంపీటీసి, సర్పంచ్ ల వైఫల్యాలను ఎండగట్టేవిధంగా ప్రతీ గ్రామం లో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. దేశం లో అమలుపరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకం గ్రామాల్లో కూడా అమలవుతున్నాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కేవలం బీజేపీ కే సాధ్యమని అన్నారు. సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల పరిపాలన, అభివృద్ధి కుంటుపడిపోతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీల పరిస్థితి పై ప్రశ్నించాలని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి తో పాటుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పీటీసి ఎడ్ల జోగిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకురాలు చాడ అనితా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, తదితరులు సమావేశం లో పాల్గొన్నారు.





# సీఎం సహాయ నిధి...పేదలకు పెన్నిధి

- ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు జూలై 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా రూ. 4,30,000 ల విలువగల 12 చెక్కులను స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ప్యాక్స్ చైర్మన్ మచ్చేందర్ లతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావుకి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణకి, బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

- -ఇద్దరు నిందితులు అరెస్ట్
- -ప్రేమ వ్యవహారం నేపథ్యంలో హత్య
- -మృతుడు మహమ్మద్ షాబిల్ గా గుర్తింపు.
- - తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్.



**మెదక్ శివంపేట, వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్లా శివంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్దూంపూర్ గ్రామ శివారులో ప్రేమ వ్యవహారంలో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చిందని మృతుడు మహమ్మద్ షాబీల్ (వయసు 21), వృత్తి: కార్ డెంటింగ్ , పెయింటింగ్ వర్క్, బోరబండ (హైదరాబాద్) కు చెందినవాడిగా గుర్తించామని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ 22.07.2025 నాడు మక్దూంపూర్ శివారులో రోడ్డుకు సమీపంలో గుర్తుతెలియని మగవ్యక్తి మృతదేహాన్ని గుర్తించారని పంచాయతీ సెక్రటరీ పోలీసులకు ఫిర్యాదు చేశారని విచారణలో మృతుడు షాబీల్ అని కుటుంబ సభ్యులు తల వెంట్రుకలు, శరీర లక్షణాల ద్వారా గుర్తించామని తెలిపారు.

**హత్యకు నేపథ్యం:**
షాబీల్, తన చిన్న నాన్న కూతురుతో పరిచయం ప్రేమగా మారింది. కానీ పెళ్లికి అంగీకరించనందున, ఆమె ఫోటోలు తన వద్ద ఉన్నాయని, సోషల్ మీడియా లో పెట్టేస్తానని బెదిరించడంతో, ఆమె తండ్రి A1: సయ్యద్ అప్సర్ (వయసు: 34) తన స్నేహితుడు A2: సారోల్ల సంతోష్ (వయసు: 39) తో కలిసి షాబీల్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. 21.07.2025 నాడు నిందితులు షాబీల్‌ను కారులో తిప్పించి, మక్దూంపూర్ శివారులోకి తీసుకెళ్లి, ఫోన్‌లో ఫోటోలు డిలీట్ చేయమని కోరగా అతను నిరాకరించాడని. దాంతో గొంతు పిసికి, తలకు బండరాయితో కొట్టి హత్యచేశారని. అనంతరం వారు అక్కడి నుంచి పరారయ్యారని, 24.07.2025 నాడు తూప్రాన్ గేట్ వద్ద సీఐ మరియు శివంపేట ఎస్సై కలసి నిందితులు సయ్యద్ అప్సర్, సారోల్ల సంతోష్ లను అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకున్నారని తెలిపారు. నిందితుల నుండి Maruti Swift కారు (TS05EK5466) రెండు స్మార్ట్‌ఫోన్లు మృతుడి దుస్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శివంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ హత్య కేసులో దర్యాప్తు కొనసాగుతోందని నిందితులను రిమాండ్‌కు తరలించగా, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికలో బీజేపీ గెలువడం పక్కా

**న్యాల్కల్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్...**

**జహీరాబాద్ వెలుతురు జూలై 24:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని హద్నూర్ గ్రామంలో న్యాల్కల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ద్వారక రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్వారక రవి మాట్లాడుతూ మండలంలోని కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి స్థానిక సమస్యల మీద పోరాడి ప్రభుత్వం పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో న్యాల్కల్ ఎంపీపీ పీఠం బిజెపి దే అలాగే జడ్పిటిసి కూడా బిజెపి గెలవబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుపడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. నరేంద్ర మోడీ పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్, న్యాల్కల్ మండల మాజీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాహుల్ పాలింకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు విష్ణు సునార్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరన్న పాటిల్, నవీన్ కుమార్, శ్రీధర్ మహారాజ్, వీరారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ గౌడ్, శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్ఐ సుజిత్ ను సన్మానించిన బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు



**జహీరాబాద్ వెలుతురు జూలై 24:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన డి. సుజిత్ ను గురువారం న్యాల్కల్ మండల బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ వారిని గంగ్వార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు న్యాల్కల్ మండలం బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి బిల్లులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 24 :**
నారాయణఖేడ్ పట్టణంలో జర్నలిస్టులకు ఇంటినిర్మాణాల బిల్లు ఇవ్వాలని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికు ఖేడ్ జర్నలిస్టుల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తా వద్ద గల ఎంపీడీఓ కార్యక్రలయం ఎదురుగా గల ప్రభుత్వం 43 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించారు. అప్పటి తహశీల్దార్ జర్నలిస్ట్ లకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టాలు తీసుకున్న జర్నలిస్టులు కేటాయించిన స్థలాల్లో కొందరు ఇంటి నిర్మాణం ప్రారంభించారు. కొందరి ఇంటి నిర్మాణం పూర్తి కాగా మరి కొందరు ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. అందుకోసం ఇంటి నిర్మాణాల కోసం అనుమతులు , బిల్లులు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జీవన్ పటేల్, అమృత్, పరమేష్, మధుసూదన్ రెడ్డి, వి.పుండరీకం, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, బాలు, ప్రతాప్ రెడ్డి, చోటు, మాణిక్, రాములు, ఎం.ఏ ఖైసర్ పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

**- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే**

**- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు**

**- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం**

**- రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ**

**- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):**



తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ-గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

## బనక చర్ల ప్రాజెక్టు పై బిఆర్ఎస్వీ జంగు సైరన్ పోస్టర్ ను ఆవిష్కరణ

**- పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 24:**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆరె బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు బనక చర్ల ప్రాజెక్టు నిర్మాణ విషయంలో మన తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాల పై అవగాహన కల్పించే దిశగా విద్యార్థి నాయకులు జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు ముందుకు సాగాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం అక్రమంగా నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణ ప్రభుత్వ యొక్క వైఖరిని విద్యార్థిని విద్యార్థులకు కరపత్రాలు ద్వారా తెలియపరచాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు తలెత్తకుండా విద్యార్థుల కోసం ప్రతి కళాశాలలో కమిటీలు వేసి విద్యార్థుల సమస్యల పై పోరాడాలన్నారు. వరద జలాలలో తెలంగాణ వాట తేల్చిన తరువాతనే, అపెక్స్ కౌన్సిల్ అనుమతుల తరువాతే ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనివ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాకేష్ , బీ.ఆర్.ఎస్వీ రాష్ట్ర నాయకులు జే.రవి కిరణ్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు ఓంకార్, బి.ఆర్.ఎస్వీ ఉపాధ్యక్షులు పరశురాం, బి.ఆర్.ఎస్వీ నాయకులు అశోక్ రెడ్డి, ఫయాజ్, మధు, లవన్, ఇస్మాయిల్, అహ్మద్, మనోజ్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు నమోదు చేసుకోవాలి

**- జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**
2025-26 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఈ-పాస్లో విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన / రెన్యువల్ కొరకు జిల్లాలోని కళాశాలలు, విద్యార్థులు ఆన్లైన్లో www.telangana.epass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సి.ఈ.టి.ఎస్. ద్వారా కన్వీనర్ కోటాలో చేర్చిన విద్యార్థుల వివరాలు నమోదు చేయడం వలన పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు చేయడానికి వీలు కల్పించబడుతుందని, స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు సెప్టెంబర్ 30వ తేదీలోగా తమ వివరాలు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, కళాశాలలు తమ రిజిస్ట్రేషన్, విద్యార్థులు నమోదు స్థితి వివరాలను పబ్లిక్ పోర్టల్లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మీడియా వాస్తవాలను వెలువరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**
ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగ పరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో



పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు.

జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**
మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన





కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, రోగులకు అందించే చికిత్సలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు పట్టికలను పరిశీలించి పాఠశాలలో వంటశాల అవసరం తెలుసుకొని మంజూరు చేయాలని తెలిపారు. 10వ తరగతి 2 బ్యాచ్ల విద్యార్థులకు స్వయంగా పాఠాలు నేర్పించి వారి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మౌలిక సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమున్న మూత్రశాలలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేవాపూర్లోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి భోజనశాలను సందర్శించి పద్ధతి ప్రకారంగా విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఆర్.ఓ. ప్లాంట్ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. మల్కపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, అధికారులకు పలు సూచనలు చేశారు. రేకులగూడ ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.



మురుగునీటి వ్యవస్థ, ఇంకుడు గుంత ఏర్పాటు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గ్రామంలోని బావిని పరిశీలించి బావికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి చుట్టూ ఫెన్సింగ్తో ఎవరు లోనికి రాకుండా పైన కప్పు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్, ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి నీరటి రాజేశ్వరి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్తర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

**- రాహుల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం**

**- రాహుల్‌కు విషయాలన్నీ వివరించామం**

**: మహేశ్ కుమార్ గౌడ్**




**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):**
బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో తగ్గించి మోసం చేశారని విమర్శించారు. ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన కీలక సమావేశం అనంతరం తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలపై చర్చించామన్నారు. అలాగే తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయ బద్ధంగా చేసిన తీరుపై పార్టీ అగ్ర నేతలకు వివరించామని, రెండు గంటలపాటు- సమావేశం జరిగిందన్నారు. మేం ఇచ్చిన సమాచారాన్ని రాహుల్ గాంధీ, ఖర్గే విన్నారని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులపై వారికి వివరించామన్నారు. గవర్నర్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన బిల్లులు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని కోసం రాష్ట్రం పంపిన బిల్లుల ఆమోదానికి కేంద్రంతో పోరాడాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా సుప్రీం కోర్టు రిజర్వేషన్ల క్యాప్ ను తొలగించేందుకు కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా పార్లమెంట్ లో పోరాడాలని కోరినట్లు- తెలిపారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం చేయాల్సింది చేసింది.. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందన్నారు. శాసనసభలో బీజేపీ ఓటు- వేసింది.. కానీ, కేంద్రం వద్దకు వచ్చే సరికి బీజేపీ యూటర్న్ తీసుకుందని తెలిపారు. దీనిపై 9వ షెడ్యూల్ లో చర్చ జరిపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. అంతేకాకుండా తాము ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలకు కుల గణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఇస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని.. ఒకవేళ కేంద్రం ఆమోదం తెలపకుంటే.. రాహుల్ నేతృత్వంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## విదేశీ విద్యా పథకానికి షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్. దుర్గాప్రసాద్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**
2025-26 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు అర్హులైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సిహెచ్.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనం అందించడం జరుగుతుందని, యు.ఎస్.ఎ., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ లలోని విశ్వ విద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ / ప్రొఫెషనల్ కోర్సులలో విద్య అభ్యసించాలనుకునే షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఆన్లైన్లో %ఒఒఒ.వఠ్రీఖఅస్త్రుఒఖ. వఙఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్సైట్లో ఆగస్టు 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులము వారై ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయలకు మించి ఉ ండరాదని, పి.జి. చదవడానికి గ్రాడ్యుయేషన్లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలని, టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్./ఐ.ఈ.ఎల్.టి.ఎస్./జి.ఆర్.ఈ./జి.ఎం.ఎ.టి. ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలని, పాస్పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వ విద్యాలయము నుండి అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మృతిచెందిన సింగరేణి కార్మికుని కుటుంబానికి, మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును అందించిన యాజమాన్యం.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**

సింగరేణి సంస్థ మందమరి ఏరియా లోని కే కే 5 గనిలో కోల్ కట్టర్ గా పనిచేస్తూ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, మోకనపల్లి లక్ష్మణ్ సతీమణి సరితకు,15 లక్షల 80 వేల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును, గురువారం గని పై నిర్వహించిన కార్యక్రమంలో కే కే గ్రూప్ ఏజెంట్ డి.రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతునికి సంస్థ నుండి ఏడు లక్షల 50 వేల రూపాయలు, ఉద్యోగుల నుండి సేకరించిన ఏడు లక్షల 87 వేల రూపాయలు, కలిపి 15 లక్షల 87 వేల రూపాయల చెక్కును అందించినట్లు తెలిపారు. సంస్థ కు సంబంధించిన ఏడు లక్షల 50 వేల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ పత్రంగా అందజేశామని, డబ్బులను జాతీయ బ్యాంకు లో పొదుపు చేసుకుని, అత్యవసరమైన కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శంభూనాథ్ పాండే, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి ఏ.రవళి, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలోని అడ్డా కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**- లేబర్ కార్డుల వల్ల వచ్చే ప్రభుత్వ బెనిఫిట్స్ ను వెంటనే వచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.**

**- ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**

బెల్లంపల్లి పట్టణంలోని అడ్డా కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేబర్ కార్డుల వల్ల ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ను వెంటనే ఇప్పించాలని, గత కొన్ని రోజు లుగా పెండింగ్ లో ఉన్న బెనిఫిట్స్ను, వెంటనే వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, గురువారం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా లేబర్ కార్డు కలిగి మృతి చెందిన, మ్యారేజ్ చేసుకున్న, ప్రసూతి అయినవారికి, ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులు సకాలంలో తెప్పించకపోవడంతో, రెక్కడితే గాని, డొక్కాడని నిరు పేద అడ్డా కూలీలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లేబర్ కార్డుల వల్ల కూలి పనిచేసుకొనే వారికి ఎన్నో బెనిఫిట్స్ వున్నాయని, ఆ బెనిఫిట్స్ కోసం ఏరోజు కూడ అవగాహన సదస్సులు నిర్వహించడం లేదని, అవగాహన సదస్సులు నిర్వహించి, లేబర్ కార్డుల వల్ల కలిగే లాభాలను కూలీలకు తెలియ చేయాల్సిన బాధ్యత ఉన్న, బాధ్యతను మరిచి ప్రవర్తిస్తున్నారని, వెంటనే లేబర్ కార్డు వల్ల కలిగే లాభాలను అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి, అందరూ కార్డు తీసుకోవాల్సిందిగా తెలుపుతూ, అడ్డాకూలీలకు వచ్చే బెనిఫిట్స్ ను వచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

**- కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది**

**- మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):** రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24**

జిల్లాలో ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగనున్న గ్రామపాలన అధికారి పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి జిల్లా విద్య, విద్యుత్, వైద్య-ఆరోగ్య, సర్వే, పోలీస్, తహశిల్దార్, మున్సిపల్ కమీషనర్ లతో గ్రామపాలన అధికారి పరీక్ష, లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గం౹౹ల నుండి మధ్యాహ్నం 1 గం?ల వరకు గ్రామపాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్లకు, మధ్యాహ్నం 2 గం౹౹ల నుండి 5 గం౹౹ల వరకు లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాల తరలింపు, స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించాలని, పరీక్ష రోజున ఉదయం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, హెల్త్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, మంచిర్యాల మండల తహశిల్దార్ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. నుండి పోలీసు శాఖ సమన్వయంతో పరీక్ష సామాగ్రి తీసుకువచ్చి పోలీసు భద్రత మధ్య ఉంచాలని తెలిపారు. ముఖ్య పర్యవేక్షకుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు కూర్చునే విధానం, వెలుతురు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు పర్యవేక్షించాలని, సరిపడా సిబ్బందిని నియమించుకోవాలని, నిబంధనల ప్రకారం పరీక్షా సామాగ్రిని తీసుకోవాలని, జవాబు పత్రాల సీలింగ్, లేబులింగ్, ప్యాకింగ్ ప్రక్రియను పరీక్షల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక అందించాలని తెలిపారు. పరిశీకులు, సిట్టింగ్ స్వాడ్ సమన్వయంతో పరీక్ష కేంద్రం నియంత్రణ, అభ్యర్థులకు సంబంధించిన ఎంప్లాయి ఐ.డి., హాల్ టిక్కెట్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్ష నియమ, నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో పరీక్ష తేది, సమయం, పరీక్ష కేంద్రం, నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షకు 70 మంది అభ్యర్థులు, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు 156 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలు చేయడం జరుగుతుందని, 5 మంది కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రోజున 9 గం?ల నుండి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గం?ల తరువాత ఎవరిని అనుమతించడం జరుగదని, మొబైల్ ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, బ్లూటూత్ పరికరాలు, చేతిగడియారాలు, కాలిక్యులేటర్స్, లాగ్ టేబుల్స్, వాలెట్లు, పర్సులు, నోట్స్, చార్ట్స్, లూస్ షీట్స్, రికార్డింగ్ పరికరాలు, హ్యాండ్బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి క్లాక్ రూమ్ / స్టోరెజ్ సదుపాయం కల్పించడం జరుగదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ముందు రోజు తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. అభ్యర్థులు బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్స్, హాల్ టిక్కెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు లను మాత్రమే తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫర్టిలైజర్ (యూరియా) దుకాణాలలో ఆర్.డి.ఓ ఆకస్మిక తనిఖీ.

### ఏక కాలంలో డివిజన్ లో 28 ఫర్టిలైజర్ (యూరియా) దుకాణాలలో రెవెన్యూ బృందం ఆకస్మిక తనిఖీలు.





**తుఫ్రాన్ వెలుతురు జూలై 24:**

ఇటీవలే జరిగిన జిల్లా కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు యూరియా గురించి వ్యవసాయ పనులకు వాడకుండా వేరే ఇతర కార్య కలాపాలకు వాడుతున్నారని ప్రస్తావించడంతో ఇట్టి విషయంలో జిల్లా




కలెక్టర్ లకు ఆదేశాలు జారి చేయడం జరిగింది. అందుకు జిల్లా కలెక్టర్, మెదక్ గారి ఆదేశాలనుసారం తూప్రాన్ డివిజన్ మొత్తం లో అన్ని మండలాల్లో రెవెన్యూ బృందం 28 యూరియా దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగ కృష్ణ మరియు %ా×% శివానంద తో కలిసి బుధవారం రోజున తూప్రాన్ పట్టణంలోని నటరాజ, హకా మరియు ఆగ్రోస్ యూరియా దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా షాపుల లైసెన్స్, నిల్వల రిజిస్టర్, విక్రయ ధరలు, నిల్వలు, మరియు నాణ్యత ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించారు. యూరియాను కొనుగోలు చేస్తున్న రైతులతో మాట్లాడి వారికి ఎదురయ్యే ఇబ్బందులను, యూరియాను ఎంత ధరకు కొన్నారు, %వీ=ా% రేటు కంటే ఎక్కువకు కొన్నారా అని ఆరాతీశారు. దుకాణాలన్నీ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్నట్లు గుర్తించబడినప్పటికీ, కొన్నిచోట్ల కొద్దిగా లోపాలు కనిపించాయని, ఈ లోపాలపై తగిన సూచనలు ఇచ్చారు. అలాగే, రైతులకు నష్టమయ్యే విధంగా ఎటువంటి అక్రమ విక్రయాలు జరపకూడదని కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే యూరియాను వినియోగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన మరియు సమయానికి సరఫరా అయ్యే విధంగా యూరియా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని ఫెర్టిలైజర్ షాపు లలో అవసరానికి సరిపడ యూరియా ఉందని, బయట సృష్టించే పుకార్లను నమ్మొద్దని తొందరపడి ఎక్కువగా యూరియా కొనుగోలు చేయొద్దని ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

**- సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం**

**- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు**

**- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు**

**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**

తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాల అసలైన రూపం బయటపడిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రకటన విడుదల చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర కేసులపై నత్తనడక విచారణలు రేవంత్ చిత్తశుద్ధిపై అనుమానలు కలుగుతున్నాయని అన్నారు. ఇందులో ఆమె అనేక అంశాలపై తనదైన శైలిలో వివరించారు. రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే 'హైడ్ అండ్ సీక్' రాజకీయ నాటకం కొనసాగుతోందని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫోన్ ట్యాపింగ్, వ్యక్తిగత నిఘా, గోప్యత ఉల్లంఘనలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపణలు చేశారన్నారు. తనతో పాటు తన కుటుంబం ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడ్డారని మాట్లాడారని.. కానీ, ఇప్పుడు ఆయన అవన్నీ మరిచినట్టుగా, ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా అనే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. అలాంటప్పుడు గతంలో రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీతో



కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని అన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ప్యాకేజీ బేరాలు కుదిరాయనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ముందు కేవలం మాటల యుద్ధం చేసుకుంటూ కుమ్ములాటలు చేసుకుంటూ, చీకట్లో ప్యాకేజీలు కుదుర్చుకుంటు-న్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై ఇప్పటికే కేంద్ర వ్యవస్థలు సంచలన విషయాలను బయట పెట్టాయన్నారు. ఈ విషయంలో నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసి.. అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా మారారన్నారు. రూ. 38,000 కోట్లతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ. 1.2 లక్షల కోట్లకు పెంచిన సంగతి తెలిసిందేనని.. వేల కోట్లు- వృథా చేసినట్లు- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు స్పష్టంగా పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులో టెండర్ల మంజూరు, పునర్నిర్మాణ ఖర్చులు, నిర్మాణ వైఫల్యాలపై సంపూర్ణ విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా, ఈ కేసును నీరుగార్చే కుట్రలకే పాల్పడుతోందన్నారు. గత 19 నెలలుగా కాళేశ్వరం అవినీతి దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తూ.. అసలు దోషులను అరెస్ట్ చేయకుండా విమర్శలకే పరిమితమైందని పేర్కొన్నారు. ఇప్పటి-కై-నా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో సీబీఐ విచారణకు కోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మాత్రమే కాదు.. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగు చూసిన డ్రగ్స్ కేసులు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, ఫార్ములా ఈ రేసింగ్ కేసులో నిధుల మళ్లింపు, ల్యాండ్ స్కాంలు, ఉద్యోగ నియామకాలలో చోటుచేసుకున్న అవకతవకలు.. ఈ కేసులన్నింటిపై విచారణ చేపడతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అసలు దోషులను పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ కుటుంబంతో కుమ్మక్కై అవినీతికి కవచంగా మారిందని తెలిపారు.

# ఎపిలో పెట్టుబడుల వెల్లువ

- రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం
- ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు
- క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
- స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం
- నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు
- నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం
- వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,జూలై24( వెలుతురు):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు–, పట్టణాల్లో రెండు సెంట్లు– ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందనిసీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్



వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, మంత్రుల పనితీరుపై కేబినెట్‌లో చర్చించారు.. గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. నవంబర్‌లో 8 క్వి.. బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించనున్నట్లు– కేబినెట్‌లో తెలియజేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు.. దేశంలోనే తొలిసారి అమరావతిలో ఇది ఆవిష్కరిస్తున్నట్లు– వెల్లడించారు.. ఇక, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో.. విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.. అందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధిపొందాయి. ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా విధానాన్ని రూపొందించాం. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ– సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలికి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు– చేయనుంది. మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

# ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

- గతంలో ధర్నా చేసిన సందర్భంగా కేసు నమోదు



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**

మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది. గత విచారణలో హాజరుకాలేక పోవడంతో మంత్రి సీతక్క గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్‌బిడబ్ల్యూను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పీక్స్ –టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగుల ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

# ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

- మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**

ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లు–గా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారి పోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# రెచ్చిపోయిన దొంగలు...అర్ధరాత్రి భారీ చోరీ

**నిజామాబాద్,జూలై24( వెలుతురు):**

నిజామాబాద్ జిల్లా లో మరోమారు దొంగలు రెచ్చిపోయారు. మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామంలో దొంగలు బుధవారం అర్ధరాత్రి దుండగులు 11 ఇళ్లలో చోరీకి పాల్పడి నగదు, బంగారం, విలువైన వస్తువులు అపహరించారు. పక్కన ఉన్న ఇళ్లకు బయట నుంచి గడియ పెట్టి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీలకు పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేపట్టారు. చోరీకి గురైన నగదు, బంగారు ఆభరణాల వివరాలను నమోదు చేసుకుంటు–న్నారు. ఎంత మేర సొత్తు చోరీకి గురైందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. దొంగతనానికి వచ్చిన దుండగులు ఉపయోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీమ్ సాయంతో పోలీసులు నిందితుల వేలిముద్రలు సేకరించారు.

# పవన్‌కు సిఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

- లోకేశ్‌ను ఆలింగనం చేసుకున్న పవన్ కళ్యాణ్
- సినిమా అద్భుతంగా ఉందని బిజెపి అధ్యక్షుడు మాధవ్ కితాబు

**అమరావతి,జూలై24( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను పవన్ కల్యాణ్ ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు . కేబినెట్ మీటింగ్ ముందు పవన్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మరోవైపు.. విశాఖపట్నం మద్దిలపాలెంలో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ– సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారని కొనియాడారు. ప్రేక్షకులను రంజింప చేయడానికే కాకుండా ఆలోచింపచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ చిత్రంలో బాగా చూపించారని కొనియాడారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.

# సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు రక్షణ

- సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సులు
- టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

**విజయవాడ,జూలై24( వెలుతురు):**

సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు– చేసిన పాత్రికేయుల సమావేశంలోమన్నవ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ– ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ– అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతోపాటు– మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియ జేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న



గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ– నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ– హ్యాకథాన్ ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటు– సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ– లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ– కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటు–న్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించారన్నారు. 2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ– పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీ–ఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 లో ఏపీ సైబర్ సెక్యూరిటీ– ఆపరేషనల్ సెంటర్ (ఆఈఃూక్షఈ) ను ఏర్పాటు– చేశారన్నారు. ఈ సంస్థ ప్రభుత్వ విభాగాలకు సైబర్ సెక్యూరిటీ– ముప్పు రాకుండా నిరంతరం పర్యవేక్షించే ప్రత్యేక కేంద్రమన్నారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీ– ఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లోకి కూడా విస్తరించాలని అంతేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టు–కున్నామన్నారు. తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీ– ఆడిటింగ్ మీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్ గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలియజేశారు.

# మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

- ఎంతగా అవినీతి జరిగిందో తేల్చాలి
- సిట్ విచారణపై షర్మిల తీవ్ర అసహనం

**విజయవాడ,జూలై24( వెలుతురు):**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్ధతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు– వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు– అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్



చేశారు. చివరకు నాన్ డ్యూటీ– పేమెంట్లు– మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు– సీఎం చంద్రబాబుకు సూచించారు. నాన్ డ్యూటీ– పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మధ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల విమర్శించారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు

## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు-గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు-, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు- సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా-టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.






## దాడిచేసిన వారిని వదలొద్దు

### రిసిప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన

మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు- తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు-. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.

## నటుడు రాజీవ్ కనకాలకు రాచకొండ పోలీసుల నోటీసులు

నటుడు రాజీవ్ కనకాల భూ లావాదేవీ వివాదంలో ఇరుక్కున్నారు. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు. మరోవైపు అదే కేసులో సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదైంది. పూర్తి వివరాలలోకి వెళితే ... హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ, పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 421 వెంచర్‌లో రాజీవ్ కనకాలకు ఓ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను ఆయన కొన్ని నెలల క్రితం విజయ్ చౌదరికి విక్రయించారు. అధికారిక రిజిస్ట్రేషన్ కూడా జరిగినట్లు తెలుస్తోంది. అయితే, విజయ్ చౌదరి అదే ఫ్లాట్‌ను ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. కానీ, ఆ తర్వాత అసలు సమస్య మొదలైంది. ఇటీవల శ్రవణ్ రెడ్డి తన ఫ్లాట్‌ను పరిశీలించేందుకు వెళ్లినప్పుడు, సదరు ప్లాట్ ఎక్కడా కనిపించకపోవడం, ఆ స్థలంలో ఆనవాళ్లు లేకపోవడం గమనించారు. తనను నకిలీ స్థలంతో మోసగించారన్న అనుమానంతో విజయ్ చౌదరిని సంప్రదించారు. అయితే, దీనిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని చెప్పి తప్పించుకున్నాడని సమాచారం. గట్టిగా అడిగితే అంతు చూస్తానని బెదిరించినట్లు శ్రవణ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ముందుగా స్థలాన్ని విక్రయించిన రాజీవ్ కనకాల పాత్రను పరిశీలించేందుకు ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ ఫ్లాట్ లావాదేవీలో రాజీవ్ పాత్రపై స్పష్టత రావాల్సి ఉంది.

# రాజీ లేకుండా అద్భుతంగా చిత్రీకరణ

## రాజమౌళి-మహేశ్ బాబు మూవీపై పృథ్వీరాజ్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం ఎంబిఆర్ఎం29. ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా తీసుకెళ్లిన క్రియేటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో మరో వండర్ క్రియేట్ చేయబోతున్నాడు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై వరల్డ్ వైడ్ బజ్ ఉంది. ఇప్పటిదాకా ప్యాన్ ఇండియా సినిమా కూడా చేయని మహేష్‌ని, ఏకంగా ఇంటర్నేషనల్ స్టార్‌ని చేసేందుకు రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్, విజువల్స్... ఇలా ప్రతి యాంగిల్‌లోనూ ది బెస్ట్ అనిపించుకునేలా తెరకెక్కించి శభాష్ అనిపించుకోవాలన్న లక్ష్యంతో జక్కన్న వర్క్ చేస్తున్నట్టు- తెలుస్తుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఆయన తన తాజా చిత్రం 'సర్జమీన్' ప్రమోషన్లలో భాగంగా ఈ మూవీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ..ఇప్పటివరకు ఎవ్వరూ ఊహించని విధంగా రాజమౌళి ఈ కథను తెరకెక్కిస్తున్నారు. ఇది ఓ అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి ఎంచుకునే ప్రతీ కథా భారీగా ఉంటు-ందనే సంగతి తెలిసిందే. ఈ చిత్రం కూడా అలానే ఉంటు-ంది. ఆయన కథను చెప్పడంతో పాటు-, విజువల్స్‌తో వండర్ క్రియేట్ చేయడంలో అసాధారణ ప్రతిభ కలిగిన దర్శకుడు అని అన్నారు. అంతేకాకుండా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులకు ఓ విజువల్ ట్రీట్‌గా నిలవనుందని పృథ్వీరాజ్ సుకుమారన్ హామీ ఇచ్చారు. ఇది మహేశ్ బాబు కెరీర్‌లోనే కాకుండా, ఇండియన్ సినిమా స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా కనిపిస్తోంది. రాజమౌళి గత చిత్రాలు బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ విజయం సాధించగా, ఈ చిత్రం వాటికన్నా మరింత విస్తృతంగా తెరకెక్కుతుందని టాక్. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినీ ప్రేమికులతో పాటు-, ఇతర భాషల ఆడియెన్స్ కూడా ఈ చిత్రంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు పృథ్వీరాజ్ వ్యాఖ్యలతో ఈ ప్రాజెక్టుపై మరింత హైప్ ఏర్పడింది.

# చిన్న సినిమా సైయారా ...పెద్ద విజయం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు-వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు-, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు- చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ-మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.




## లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

### పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్

డిఫరెంట్ క్యారెక్టర్లు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ



ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷-లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.

## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన



**న్యూఢిల్లీ,జూలై24( వెలుతురు):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నాలుగో రోజుకి చేరుకున్నారు. బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్లకార్డులు ప్రదర్శించంతో పాటు– వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభ సైతం మధ్యాహ్నానికి వాయిదా పడింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా ఎలాంటి కార్యక్రమాలు సాగలేదు.

## టిడిపి అధ్యక్షుడు పల్లాకు ఊరట

**- విశాఖలో భవన నిర్మాణాల కూల్చివేతలో చర్యలు**

**- ఆనాటి అధికారుల ఉల్లంఘనలపై సస్పెన్షన్లు**



**విశాఖపట్టణం,జూలై24( వెలుతురు):**
టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు ఊరట లభించింది. గాజువాక మెయిన్ రోడ్డులో కమర్షియల్ కాంప్లెక్స్ కూల్చివేతకు బాధ్యులపై వేటు పడింది. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్‌కు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ప్రత్యక్షంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో అప్పటి డిప్యూటీ– సిటీ ప్లానర్ నరేందర్ రెడ్డి, ప్లానింగ్ సూపర్ వైజర్ వరప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వినయ్ ప్రసాద్‌లను సస్పెండ్ చేస్తూ పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే భవన నిర్మాణాల కోసం పల్లా శ్రీనివాస్ అనుమతులు పొందారు. 2021 ఏప్రిల్ 25న అర్ధరాత్రి వేళ జీవీఎంసీ సిబ్బంది వెళ్లి భవనాన్ని కూల్చివేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని పల్లా శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. నోటీసులు ఇవ్వకుండా, నిబంధనలు పాటించకుండా వ్యవహరించారని కేసు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లా శ్రీనివాస్ కమర్షియల్ బిల్డింగ్ కూల్చివేత ఘటనపై విచారణ జరిగింది. ఏడాది తర్వాత రాజకీయ దురుద్దేశంతో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసినందుకు బాధ్యులైన అధికారులపై వేటు పడింది. అప్పటి జీవీఎంసీ కమిషనర్ సృజన కూడా బాధ్యవహించాల్సిందేనని పల్లా శ్రీనివాస రావు అన్నారు.

## యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

**- పోటాపోటీగా జాగృతి, బిఆర్ఎస్ కార్యక్రమాలు**

**- 26న కొంపల్లిలో జాగృతి, నాచారంలో బిఆర్ఎస్ శిక్షణ**



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**
తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు బిఆర్ఎస్,జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని ఓ కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం తో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. అదే రోజు నాచారంలోని కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు–, విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.

# ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన

**- సృజనాత్మక శక్తిని వెలికితీసేలా ప్రత్యేక దృష్టి**

**- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్ ఏర్పాటు**

**- అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్**



**విజయవాడ,జూలై24( వెలుతురు):**
సమగ్ర శిక్ష ద్వారా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధనను అందించడంతో పాటు– సృజనాత్మక శక్తిని వెలికితీసేలా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. స్వరాంధ్ర – 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో ఎ.కొండూరు, రెడ్డిగూడెం, గంపలగూడెంలలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో మైనార్టీ విద్యార్థులతో పాటు బీసీ, ఎస్టీ, ఎస్సీలతో పాటు– విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటు–గా ఫలితాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ద్వారా మూడు దశలలో 29 పాఠశాలలను ఎంపిక చేసుకుని ఐకాన్ స్కూల్స్‌గా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం 6 కోట్ల 72 లక్షల రూపాయలను మంజూరు చేసి రూ.4 కోట్ల 72 లక్షలు నిధులను విడుదల చేయడం జరిగిందని ఇప్పటికే 2 కోట్ల 32 లక్షల రూపాయల పనులను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఆయా స్కూల్స్‌లో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు– చేసి విద్యార్థులు మెరుగైన పరిశోధనలు చేసేలా, వినూత్న ఆలోచనలను కార్యరూపమిచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్స్ విత్ స్పెషల్ నీడ్ పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రై సైకిళ్లు, బ్రెయిలీ కిట్లు–, ఎల్బో క్రచ్‌లు, టీఎల్ఎం కిట్లు, వీల్ ఛైయిర్లు, వాకింగ్ స్టిక్‌లు వంటి ఉపకరణాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మికులు, బడిమానిన పిల్లలను గుర్తించి ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించడంద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని.. జిల్లాలో 94 వేల 480 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు జతల స్కూల్ యూనిఫామ్, బెల్ట్, బ్యాగు, బూట్లు–, నోట్ బుక్స్, –టె–క్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్, డిక్షనరీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇగ్నైట్ సెల్ సందర్శనలో కలెక్టర్ వెంట సమగ్ర శిక్ష అడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, సీఎంవో ఎన్. చంద్రశేఖర్, ఏఎంవో ఎస్.అశోక్‌బాబు, అసిస్టెంట్ ఏఎంవో శిరీష, ప్రోగ్రాం ఆఫీసర్ ఏవీవీ ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

**- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి**

**- గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన**




**వాషింగ్టన్,జూలై24( వెలుతురు):**
గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు– చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు– తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు–బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷–లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ చేసిందే మీరు

**- తప్పలను కప్పిపుచుకునేందుకు సిఎంపై నిందలా**

**- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన పనులు ఇతరులు చేస్తారని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. తమ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై సమాధానం చెప్పాలన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సిఎం రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేక పోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు. మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇవన్నీ త్వరలోనే బట్టబయలు అవుతాయన్నారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

**- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్**

**- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసిన కెటిఆర్**



**హైదరాబాద్,జూలై24( వెలుతురు):**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## శివభక్తులపైకి దూసుకెళ్లిన కారు

- నలుగురు భక్తుల మృతి




**భోపాల్,జూలై24( వెలుతురు):**
గ్వాలియర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రా– ముంబై నేషనల్ హైవేపై శివపురి లింక్ రోడ్డులో కారు అతివేగంతో కన్వరియాల పైకి దూసుకెళ్లడంతో నలుగురు భక్తులు చనిపోయారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. భదావనంలోని ఒక శివాలయం నుంచి గంగాజలం సేకరించి సిమారియా గ్రామానికి తిరిగి వస్తున్న కన్వరియాల బృందాన్ని అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టి బోల్తాపడింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోయి టైరు పేలడం వల్ల ఈ ఘటన ప్రమాదానికి దారితీసింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కన్వరియాలు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పోలీసులు ప్రమాదం స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇలా జరగడానికి గల కారణం అతివేగమేనని పోలీసులు భావిస్తున్నారు.

## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**భద్రాచలం,జూలై24( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com